

## ఆడ పిల్ల ఉన్న ప్రతీ ఇల్లు ఎప్పుడు సంతోషకరంగా ఉంటుంది

ప్రతీ కుటుంబానికి ఆడపిల్ల ఒక గిఫ్ట్ లాంటిది బాలికల హక్కులను పరిరక్షించాలి

ఉజ్వలతో బాలికల అభ్యున్నతికి కృషి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

7 లో..


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 25-1-2026 పేజీలు : 11


# వేడెక్కిన రాజకీయం

వరంగల్, జనవరి 24

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ వెలువడకముందే పట్టణాల్లో రాజకీయాలు వేడెకుతున్నాయి. రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశావహులు టికెట్ల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కొందరైతే ఏకంగా వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్తూ ఓటర్ల మద్దతు కూడగట్టుకుంటున్నారు. ప్రధాన రాజకీయ పక్షాలు సైతం మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవడం కోసం ఎత్తులు వేస్తున్నాయి. ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కసరత్తు జరుగుతుండడంతో ఆశావహులు అలర్ట్ అయ్యారు. షెడ్యూల్ వెలువడకముందే ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తున్నారు. వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నాలు చేస్తున్నారు.





# అధిక ఆదాయం వచ్చే పంటలను సాగుచేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

మార్కెట్ గోదాం నిర్మాణం రైతులకు ప్రయోజనకరం-ఎంపి కడియం కావ్య

పంట నిల్వ చేసుకునే సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మార్కెట్ గోదాం నిర్మాణం వల్ల పంట నిల్వ విక్రయ సౌకర్యాలు మెరుగైవుతాయి : కలెక్టర్ రాహుల్ శర్మ



మిగతా 4లో...

## మేడారంలో తాత్కాలిక ఆర్టీసి బస్‌స్టాండ్ ప్రారంభం

- భక్తులకు శాశ్వత రవాణా సౌకర్యాలే లక్ష్యం
- రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మేడారం జాతరకు చారిత్రాత్మక రవాణా మౌళిక వసతులు




3 లో..

# మున్సిపల్ ఎన్నికల కోసం ఆగ మేఘాల మీద శంకుస్థాపనలు

**- మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు కాంగ్రెసుకు లేదు**

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట జనవరి 24 (ప్రజాజ్యోతి)**

నర్సంపేట మున్సిపాలిటీలోని గ్రీన్ రిసార్ట్స్ లో బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మున్సిపాలిటీ 30 వార్డుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు బాకీ ఉన్న కార్డును ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఒక్క హామీని కూడా పూర్తిగా హమాలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను ప్రతి గడపగడపకు బాకీ కార్డు రూపంలో పంచాలి. నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు బాకీ ఉన్న కాంగ్రెసుకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటుఆడిగే హక్కులేదు..ఎన్నికల కోసం ఆగమేగాల మీద ఒక్కొక్క రోడ్డుకు మూడు మూడు రాళ్లతో శంకుస్థాపన చేస్తున్నారు.హామీలు అమలు చేయలేదు, అభివృద్ధి చేయలేదు ప్రజలు నిలదీస్తారని భయంతో ఎమ్మెల్యే వార్డుల మీద పరుగులు పెడుతున్నారు.ఆనాడు శాంతియుత వాతావరణంలో ప్రజాస్వామ్య పాలనలో కేసీఆర్ నాయకత్వంలో మీ బిడ్డ గా నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు ఎ ఒక్క వర్గానికి అన్యాయం జరగకుండా పనిచేసాను.ఏ పార్టీ వాళ్ళైనా వ్యక్తిగత కుట్రలు చేయకుండా తప్పుడు కేసులకు తావివ్వకుండా అన్ని వర్గాల ప్రజలకి పనిచేసాను అభివృద్ధినీ సకాలంలో తక్కువ సమయంలో కరోనా మహమ్మరని ఎదిరించి ఆనాడు బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధిగా అభివృద్ధి చేసాను. మనం చేసినా అభివృద్ధిని మున్సిపల్ ఎన్నికలలో ప్రజల ముందు పెట్టాలి తద్వారా నర్సంపేట గడ్డపై గులాబీ జెండా ఎగుర వేయాలని కోరుతున్నాను.2 సంవత్సరాలు పూర్తయింది ఇప్పటివరకు అభివృద్ధి జాడలేదు.నా సొంత గ్రామమైన నల్లబెల్లిని ఎంత అభివృద్ధి చేశానో ఈనాటి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అమీనాబాద్ గ్రామం కూడా గులాబీ పార్టీ అభివృద్ధి చేసింది.మన కుటుంబమంతా కేసీఆర్ కుటుంబం ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో పనిచేస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు,సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాస్తున్నారు,రెచ్చగొట్ట మాటలు మాట్లాడుతున్నారు ,పాలన అంటేనే పోలీస్ నర్సంపేట నియోజకవర్గం పోలీస్ స్టేషన్ లు అన్ని కూడా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం అయ్యాయి రెండు ఏండ్ల నుండి నిధులు నిల్వ ఉన్నవి నర్సంపేట లో నేను తెచ్చిన జీవోలు చెల్లని అని అంటున్నారు, పనికిరాని జీవో అని వెకిలి మాటలు మాట్లాడిన వాళ్లు కూడా అధికారం చెలాయిస్తున్నారుతుడుచుకోవడానికి కూడా జీవోలు పనికిరానవీ అన్నారు నర్సంపేటలో పాలన కొనసాగిస్తున్నారు,ఇది నర్సంపేటకు మంచిది కాదు ఏ ప్రాజెక్ట్ అయిన ఏ పథకమైన ప్రారంభిస్తే దానికి సంబంధించి కొనసాగింపు ఉండాలి ప్రభుత్వాలు మారిన కూడా గొడ్డలి కాటు పడ్డట్టు ఆగింది నర్సంపేట అభివృద్ధి ఆనాడు నేను శాసన సభ్యునిగా ఉన్నప్పుడు నిలువ ఉంచిన నిధులు మీ అందరికీ తెలుసు,మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్ ఆనాడు నేను సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్నప్పుడు నాటి ఇరిగేషన్ శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు గారి కృషితో మొదట సిద్దిపేట కి రాగా 2 వ ది కెసిఆర్ హరీష్ రావు ఆశీస్సులతో నర్సంపేట లోని మాదన్న పేట మినీ ట్యాంక్ బండ్ తీసుకు రావడం జరిగింది.దీనిపై టెండర్ దొంతి మాధవరెడ్డి శ్రీమాత కన్స్ట్రక్షన్ మీద వేశారు.మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్ ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాడు దొంతి మాధవరెడ్డి ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా ఉండి మన ప్రభుత్వం ఇచ్చిన టెండర్ శ్రీమాత కన్స్ట్రక్షన్ పేరు మీద వేసుకున్నాడు మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్ పేరు మీద ఆరు కోట్ల రూపాయల బిల్లును శ్రీమాత కన్స్ట్రక్షన్ పేరు మీద ఎత్తాడు మాధవరెడ్డి కాంట్రాక్టర్ గా పనులుచేస్తున్నాడు తప్ప ఎమ్మెల్యే గా ఎక్కడ పాలన చేయడం లేదు. మాదన్నపేట ట్యాంక్ బండ్ పై ఇప్పటివరకు సమీక్ష లేదు దిక్కులేదు దాని గురించి మాట్లాడే నాథుడే లేడు 2 వ సారి నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు కమలాపురం నుండి నాగుర్లపల్లి వరకూ చెరువు మీదుగా డబుల్ రోడ్డు సీసీ రోడ్డు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో టెండర్లు వేస్తే అవి పక్కకు పెట్టి రద్దు చేశాడు.మాదన్నపేట నుండి బోజ్యనాయక్ తండా వరకు డాంబరు రోడ్డు మంజూరు చేస్తే కంకర పోసి కాంట్రాక్టర్ వెళ్లి పోయాడు ఇంత వరకు ఆ రోడ్డు విషయం పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. ఎస్డిఎఫ్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 8 గ్రామాలకు మహిళ బిల్డింగ్ లు మంజూరు చేస్తే వాటి పై ఇప్పటివరకు మాట్లాడిన వాళ్ళు లేరు మహేశ్వరం గ్రామం శివాజీ స్కూల్ నుండీ రామవరానికి కూడా డాంబర్ రోడ్డు ఇచ్చాను దాని పూర్తిగా ఆపినరు మహేశ్వరం గ్రామానికి మూడు కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు అభివృద్ధి చేసిన అందులో ఇంకా కోటి రూపాయలు నిల్వ ఉన్నాయి ఆ నిల్వ నిధులతో సిసి రోడ్డు పోసే దిక్కులేదు. రాజపల్లి నుండి గురజాల కి డాంబారు రోడ్డు మంజూరు చేశాను ఆ ఊరును 2 ముక్కలుగా చేశాడు ఎన్నికల లో కాంగ్రెస్ గెలుపుకోసం. పాలకుడిగా సగం టర్మ్ పోయింది దేనికి కూడా ఉపయోగ పడలేదు మీరే సాక్ష్యం కరోనా వచ్చినటువంటి సమయంలో భార్య భర్తలు కలవలేనటువంటి పరిస్థితి రాష్ట్రంలో నర్సంపేట తలెత్తుకునే విధంగా ఐసోలేషన్ సెంటర్ పేట్టి 10, 000 రక్త దానాలు సేకరించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో పనిచేస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు , సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాస్తున్నారు, రెచ్చగొట్ట మాటలు మాట్లాడుతున్నారు, నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండతో,పోలీస్ అధికారులు,మైనింగ్ అధికారుల సహకారంతో మైనింగ్ మోరం దండ యదేచ్ఛగా కొనసాగుతున్నది.మెడికల్ కాలేజీ దగ్గర మట్టిని తోడి సొమ్ము చేసుకుంటున్నారు. మున్సిపాలిటీ అధికారులు, మైనింగ్ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు కూడా ఇందులో వాటాలు ఉన్నాయి. ఒకే సిండికేట్ ద్వారానే జరగాలని చెప్పి మిగతా వాళ్లను మనం తరలించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారు. సోషల్ మీడియా లో కాంగ్రెస్ పార్టీ నీ ప్రశ్నిస్తే పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు.నిబంధనల ప్రకారం ఎంత లోతు, ఎంత వెడల్పు తీసినటువంటి వివరాల సేకరణ కూడా చేయడం జరిగింది.నిబంధనలకు విరుద్ధంగామట్టి ని తవ్వుతున్నారు.దీనిపై ప్రత్యేక విచారణ జరగాలని, ఈ విచారణ ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా వాళ్ళు పట్టించుకోవడం లేదు.ఈ కార్యక్రమంలో మాజీ ఆర్ఎస్ ఎస్ రాష్ట్ర డైరెక్టర్,మాజీ ఒడిసిఎంస్ ఛైర్మెన్, జెడ్పీ వైస్ చైర్మన్,నియోజకవర్గ కోఆర్డినేటర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,మున్సిపల్ వైస్ చైర్మన్,జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు,మాజీ ఎంపీపీ లు,మాజీ జడ్పీటీసీ లు,అన్ని మండల పార్టీ అధ్యక్షులు,ఎన్నికల కన్వీనర్లు,పట్టణ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు,యూత్ నాయకులు,మహిళ నాయకులు, పట్టణ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం,నూనెను అందించిన ఎస్ఆర్ఆర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జనవరి 24 ప్రజా జ్యోతి**

సేవే పరమావధిగా పనిచేస్తున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి మండలం దుబ్బతాండ గ్రామంలోసీనియర్ నాయకులు దేదావత్ విజయ్ తల్లి నరసమ్మ అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజీ ల బియ్యం, 5 ఆయిల్ క్యాన్ల ను సహాయంగా అంద చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపతి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయం ను వారికి లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ ,గజవెల్లి ప్రసాద్, చందు రాము, సంకినేని ఎల్లస్వామి కుటుంబనికి అందించినారు. గ్రామ స్థానిక నాయకులు అయిన దేదావత్ వెంకన్న దేదావత్ జగన్ దేదావత్ హరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల పెన్నిధి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి జనవరి 24 ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు చందు సతీష్ కు ఇటీవల కాలుకు గాయమై చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి మరియు ఎండీ రజియా అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు.పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రాము చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము, మండల పార్టీ ముఖ్య నాయకులు గజావెల్లి ప్రసాద్ , చందు మల్లేష్, ఎండీ అక్బర్, ఎండీ యూసఫ్, మచ్చ సత్యం, ఎనగందుల యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, బండారి అశోక్, ఐత రవి, ఐత జంపి, ఉబ్బని మధు, ఉబ్బని కిషోర్, గారే విష్ణు, గారే యకూబ్‌లి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలి

**సర్పంచ్ సహేంద్ర బిక్షపతి**

**రాయపర్తి జనవరి 24 ప్రజాజ్యోతి**




వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలొని గర్భిణీ స్రీలకు, నవజాత శిశువులకు గ్రావిడ్ హోమ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆరోగ్య సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి అధ్యక్షతన నిర్వహించగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారె సాహెంద్ర బిక్షపతి, డాక్టర్ రమ్య వందన శెట్టి మాట్లాడుతూ గర్భిణీ స్రీలు సరియైన భోజనంలో ఆకు కూరలు ప్రోటీన్స్ ,క్యాల్షియం, ఉండేటు వంటి కూరలను తినాలని పాలు, గుడ్లు , పప్పు దినుసులు ఎక్కువగా వాడుకోవాలని దానితో పాటు వ్యాయామం చేస్తూ ప్రతి నెల డాక్టర్ ని సంప్రదించాలని సమయానికి మందుల వేసుకోవాలని గర్భిణీ స్రీలకు చూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి వినోద్ ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్ గర్భిణీ స్రీలు పాలుగోన్నారు.

# మేడారంలో తాత్కాలిక ఆర్టీసి బస్‌స్టాండ్ ప్రారంభం

- భక్తులకు శాశ్వత రవాణా సౌకర్యాలే లక్ష్యం
- రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మేడారం జాతరకు చారిత్రాత్మక రవాణా మౌలిక వసతులు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర - 2026 ఏర్పాట్లలో భాగంగా మేడారంలో రవాణా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకున్న కీలకనిర్ణయాలను ప్రకటిస్తూ,రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మేడారాన్ని సందర్శించి తాత్కాలిక ఆర్టీసి బస్‌స్టాండ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మేడారం జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4,000 ఆర్టీసి బస్సులను ప్రణాళిక బద్ధంగా నడుపుతున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులు కూడా వెంటనే పెంచే విధంగా శాఖ సిద్ధంగా ఉందన్నారు.ఈ ఏర్పాట్ల కోసం రవాణా శాఖ తరపున వందలాది మంది అధికారులు,సిబ్బందిని ప్రత్యేకంగా నియమించి, జాతర ప్రయాణ సేవలను అధికారికంగా ప్రారంభించినట్లు తెలిపారు. జాతర ప్రయాణ సేవలు జనవరి 20 నుండి ఫిబ్రవరి 1 వరకు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ కాలవ్యవధిలో ప్రయాణికులకు రవాణా సేవలతో పాటు భద్రత, ఆరోగ్య సహాయం వంటి అంశాల్లో కూడా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్,స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సహా ఆర్టీసీ ఉన్నతాధికారులు జాతర విజయవంతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భక్తులు తమ ప్రయాణాన్ని సురక్షితంగా,సౌకర్యవంతం గా పూర్తి చేసుకోవాలంటే తప్పనిసరిగా ఆర్టీసీ బస్సులనే వినియోగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.స్వంత వాహనాలతో వస్తే దూరంగా పార్కింగ్,ఎక్కువ నడక వంటి ఇబ్బందులు తప్పవని, ఆర్టీసీ బస్సులు గద్దెలకు సమీపంలోనే దించుతాయని తెలిపారు.ఆర్టీసీ ప్రయాణం భద్రతాపరంగా మరింత నమ్మదగిందని అన్నారు. జాతర సమయంలో చిన్న పిల్లలు తప్పిపోయే ఘటనలు నివారించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న చైల్డ్ ట్రాకింగ్ సిస్టమ్‌ను ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని మంత్రులు కోరారు.ఈ విధానం ద్వారా తప్పి పోయిన పిల్లలను వేగంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..గత 2024లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం జాతరకు రవాణా మౌళిక వసతులు కల్పించాలనే దూరదృష్టితో ముందడుగు వేశారని గుర్తు చేశారు.ప్రతి మహా జాతర సమయంలో తాత్కాలిక ఏర్పాట్లతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దీర్ఘకాలిక పరిష్కారంగా శాశ్వత ఆర్టీసీ బస్‌స్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఏడాది జాతర సందర్భంగా అధికసంఖ్యలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడమే కాకుండా,ఈసారి మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా మేడారానికి వచ్చి రవాణా ఏర్పాట్లను పరిశీలించారని,ఇందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు,ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం




చేశారు.ములుగు జిల్లాలో సంవత్సరాల తరబడి బస్ డిపోలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వెంటనే స్పందించి దాదాపు రూ.5 కోట్ల వ్యయంతో శాశ్వత బస్?డిపో మంజూరు చేసినందుకు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బస్ డిపో అంశంపై మంత్రి సీతక్క వివరిస్తూ.. రూ.7 కోట్ల వ్యయంతో ఏటూరునాగారంలో ఆర్టీసీ బస్‌డిపోను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏటూరునాగారంలో డిపో ఏర్పాటు చేస్తే అటవీ ప్రాంతాలు,భద్రాచలం,మంగపేట,వాజేడు,వెంకటాపురం వంటిప్రాంతాలన్నీ సమగ్రంగా కవర్? అవుతాయని స్పష్టం చేశారు.అందుకే ఏటూరు నాగారమే అనుకూల ప్రాంత మని సూచించగా,ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. అలాగే మంగపేట,ములుగు తదితర మండలాల్లో మినీ బస్‌స్టేషన్లను సైతం మంజూరు చేయడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో బిసి సంక్షేమ శాఖ ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఈ ప్రాంతాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్?కనుగుణంగా మేడారం అభివృద్ధిమేడారం జాతర ఏర్పాట్లలో భాగంగా చేపడుతున్న నిర్మాణాలు, షెడ్లు,క్యూ లైన్ల రూపకల్పన పూర్తిగా మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. జాతరసమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లను ప్రస్తుతం వినియోగంలోకి తీసుకు వస్తున్నామని,అయితే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని తిరిగి అమర్చుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.గద్దెల ప్రాంగణాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే దిశగా మాస్టర్ ప్లాన్ రూపొందించామని, జాతర అనంతరం అవసర మైతే కొన్ని షెడ్లను తొలగించి మరింత అనుకూలమైన ప్రాంతాల్లో తిరిగి ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకోసం షెడ్ల నిర్మాణాన్ని బోల్టు, నట్లు ఉపయోగించే విధంగా రూపొందించామని,తద్వారా భవిష్యత్తులో సులభంగా మార్పులు చేసుకునే వీలుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్,ఈడీ- ఆపరేషన్ మునిషేకర్,ఎడ్ కరీంనగర్,సోలోమన్,ఈడి ఈఎన్ జీజి వెంకన్న,సిటిఎం శ్రీధర్,ఆర్ఎం వరంగల్ విజయ భాను,డిప్యూటీ ఆర్ఎం భానుకిరణ్ ఆర్టీసీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురం హైస్కూల్ హెచ్ఎం రవీందర్‌కి ఘనంగా వీడ్కోలు

**చెన్నారావుపేట జనవరి 24 (ప్రజా జ్యోతి)**
చెన్నారావుపేట మండల పరిధిలోని కోనాపురం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాము రవీందర్ శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఆయనను, వారి ధర్మపత్నిని గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...రవీందర్ హెడ్ మాస్టర్?గా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల



భవిష్యత్తుకు చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ, గ్రామంలో విద్యాభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. పదవీ విరమణ తర్వాత వారి శేష జీవితం సుఖశాంతులతో గడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహరాములు,గ్రామ వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం,గ్రామ ప్రముఖులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**ఎమ్మెల్యే నాగరాజు**

**వర్ధన్నపేట జనవరి 24, ప్రజాజ్యోతి**



వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట పురపాలక సంఘం ఎన్నికల సందర్భంగా ఎన్నికల సన్నాహక సమావేశాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రాబోయే పురపాలక ఎన్నికల్లో పార్టీని ఘన విజయం దిశగా నడిపేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి డివిజన్?లో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు.ఎన్నికల సన్నాహకాల్లో ఎలాంటి అలసత్వం లేకుండా, బాధ్యతతో ముందుకు సాగాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ శ్రీ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మాజీ వార్డు మెంబెర్స్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిర్రు యాకయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట జనవరి 24, ప్రజాజ్యోతి**



వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామానికి బిర్రు మహేందర్ తండ్రి గారైన బిర్రు యాకయ్య మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట నియోజక వర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మెన్ నరుకుడు వెంకటయ్య కాంగ్రెస్ నాయకులు, మన్నే బాబురావు, బిర్రు మౌనిక రాజు జక్కి గోపాల్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తుల్ల రవి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై రాజేష్ రెడ్డి

**ప్రజా జ్యోతి తనదైన శైలిలో వాస్తవాలను వెలికితీస్తూ కథనాలు రాస్తూ తనకంటూ ఓ ప్రత్యక్షత సంపాదించుకుంది : ఎస్ఐ రాజేష్ రెడ్డి**




**చెన్నారావుపేట జనవరి 24 (ప్రజాజ్యోతి)**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్?లో ప్రజా జ్యోతి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్?ను ఎస్సై రాజేష్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో ప్రజా జ్యోతి పత్రిక ముందుంది ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, నిష్పక్షపాత వార్తలతో పత్రిక మరింత పురోగతి సాధించాలని ఆయన కోరారు. విలేకరులు సామాజిక బాధ్యతతో పనిచేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నిలవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఏఎస్ఐ లక్షణా మూర్తి, కానిస్టేబుల్‌నరేష్, క్రాంతి, ప్రజావాణి రిపోర్టర్ రాజు పాల్గొన్నారు.

# అధిక ఆదాయం వచ్చే పంటలను సాగుచేయాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

**మార్కెట్ గోదాం నిర్మాణం రైతులకు ప్రయోజనకరం-ఎంపి కడియం కావ్య**

**పంట నిల్వ చేసుకునే సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మార్కెట్ గోదాం నిర్మాణం వల్ల పంట నిల్వ విక్రయ సౌకర్యాలు మెరుగైవుతాయి : కలెక్టర్ రాహుల్ శర్మ**





**ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి**

రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పాత ఇస్సిపేట గ్రామంలో రూ.13 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మార్కెట్ గోదాం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఎకరాలు పామాయిల్ సాగుకు అనుకూలమైన భూములు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఆశించిన స్థాయిలో పామాయిల్ సాగు జరగడం లేదని పేర్కొన్నారు. రైతులను ప్రోత్సహిస్తూ పామాయిల్ సాగు విస్తరణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పామాయిల్ పంటకు కచ్చితంగా మద్దతు ధర లభిస్తుందని ఇప్పటికే టన్నుకు రూ.20 వేలు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటలు సాగు చేపట్టి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. పామాయిల్ సాగుకు ఎకరానికి సంవత్సరానికి రూ.51 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలు లక్ష్యాల మేరకు పనిచేయాలని, నిర్దేశిత లక్ష్యాలు నెరవేర్చకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతాంగానికి ఇప్పటివరకు లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. 21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రైతులకు 3 వేల కోట్లు సన్నరకం ధాన్యానికి బోనస్ చెల్లించినట్లు తెలిపారు. 16 వేల కోట్ల వ్యయంతో ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ గోదాం నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళ స్వయం సహాయక సంఘాలకు స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ మార్కెట్ గోదాం నిర్మాణం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. తన ఎంపీ నిధుల ద్వారా నియోజకవర్గంలో రైల్వే లైన్, విద్యాలయాలు తదితర అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటలకు సరైన మార్కెట్ ధరలు లభించని పక్షంలో పంట నిల్వ చేసుకునే సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుందని తెలిపారు. మెయిన్ రోడ్ నుండి గోదాము వరకు రహదారి సౌకర్యం కల్పించేందుకు 2 కోట్ల 50 లక్షల వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో మోడల్ మార్కెట్?తో పాటు మిర్చి పరిశోధన కేంద్రం, అదనపు సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు వరి, మిర్చి, పత్తి అధికంగా సాగు చేస్తుంటారని తెలిపారు. చిట్యాల,జడల్ పేటలో అదనపు గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. బుద్ధారం ప్రాంతంలో కూడా 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల పక్షాన ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ఈ ప్రాంత రైతులకు మార్కెట్ గోదాం నిర్మాణం వల్ల పంట నిల్వ, విక్రయ సౌకర్యాలు మెరుగవుతాయని, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్, డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, డీఆర్?డీఓ బాలకృష్ణ, డిఏఓ బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్, ఎంఆర్ఓ సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,వివిధ గ్రామాల సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షపై అవగాహన

**ధర్మసాగర్ హిందీ ఉపాధ్యాయురాలి విస్తృత ప్రచారం**



**వరంగల్ సిటీ, జనవరి 24(ప్రజాజ్యోతి):** వరంగల్ ఉమ్మడి జిల్లాలో 2026-27విద్యాసంవత్సరంలో సాంఘిక సంక్షేమ గురుకులాలతో పాటు బిసి, ట్రైబల్ వెల్ఫేర్ మరియు జనరల్ గురుకులాల్లో ప్రవేశ పరీక్ష అవగాహన కార్యక్రమంలో భాగంగా హన్మకొండ హంటర్ రోడ్డులో ఉన్న ధర్మసాగర్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు మాడిశెట్టి సుధ, ప్రిన్సిపాల్ సల్ల శైలజ లు విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నారు. శనివారం వరంగల్ ఎల్బీనగర్ లో గల చార్ బౌళి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలను సందర్శించి గురుకులాల్లో ప్రవేశం కోసం నాల్గవ తరగతి మరియు 6 నుంచి 8వతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరిని జనవరి 25వ తేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 22న జిల్లా కేంద్రాలలో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా గురుకుల పాఠశాలలో కల్పించే వసతులు, విద్యా ప్రమాణాలు, క్రీడలు తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్రకు మంత్రి తుమ్మల అభినందనలు

**ప్రజాజ్యోతి-మొగుళ్లపల్లి (జనవరి 24)**



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఒక్క గోడౌన్ శంకుస్థాపనకు పిలిచి నియోజక వర్గానికి మరిన్ని గోడౌన్‌లు, సొసైటీలు, మరిన్ని అభివృద్ధి పనులు కావాలని అడిగారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామాన్నీ, ప్రతీ గడపను టచ్ చేసిన రాష్ట్రంలో ఏకైక ఎమ్మెల్యే గండ్ర సత్తన్న ఒకరని నాకు పరిచయం అయినప్పటి నుండి చూస్తున్నానని ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రతీ గడప గడప తిరిగే వ్యక్తి సత్తన్న అని పేర్కొన్నారు.రాజకీయాలంటే ప్రజల కొరకు కష్టపడి పనిచేయాలనే తపన ఉన్న నిక్కచ్చైన వ్యక్తి ఎమ్మెల్యే సత్యనారాయణరావు అని అభినందనలు తెలిపి ప్రశంశలు కురిపించారు.

## సర్పంచ్ ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం

**చెన్నారావుపేట జనవరి 24 (ప్రజాజ్యోతి)**



చెన్నారావుపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి మరియు ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్ లు శనివారం ఘనంగా సన్మానించబడ్డారు. స్థానిక హైస్కూల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ కంది శ్వేత రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులతో కలిసి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మానుపాటి పాపమ్మ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు వేముల కిషోర్, పోలేపల్లి రవి, రజిని, ఉమాదేవి, తన్వీర్, ఇల్ల సూరయ్య, అనిల్, రాజు, క్రాంతికుమార్, రాజశేఖర్, సునీల్ మరియు సీఆర్పీలు సంపత్, స్వామి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ వద్దిరాజు జన్మదిన వేడుకలు

**అన్నదానాలు, ప్రత్యేక పూజలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వి ఆర్ సి యూత్ సభ్యులు**





**వరంగల్ సిటీ, జనవరి 24(ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నాయకులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మమైదాన్ జంక్షన్లో వి.ఆర్.సి యూత్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి సుమారు 300 మందికి పండ్లు మరియు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్, వి ఆర్ సి యూత్ సభ్యులు ఏరుకొండ వినయ్, ఎండి షారుక్ ఖాన్, సిరిమల్లె కిరణ్, నానవరపు సందీప్, రవ్వల ప్రభాకర్, చోటు, మహేష్, మురళి, నాగపురి రమేష్, అల్లపు సాయి తదితరులు పాల్గొన్నారు

**భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు**

బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు, వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు పురస్కరించుకొని రవిచంద్ర యూత్ వింగ్ సభ్యులు ఉదయం భద్రకాళి ఆలయంలో రవిచంద్ర గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, అనంతరం అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనం అందించారు.

# ఉపాధిహామి హామీ పథకం పై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం

**విబి జిరామ్ జి పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ డాక్టర్ మొహమ్మద్ రఫి**



**మహాముత్తారం,జనవరి 24. ప్రజాజ్యోతి**
శనివారం కాటారంలో బీజేపీమండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ ఆధ్వర్యంలోముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈసమావేశ లో ముఖ్య అతిథి గా ఐతీ మొహమ్మద్ రఫి పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం రద్దు కాలేదు పథకం పేరు మాత్రమే మారిందని తెలిపారు. పార్లమెంట్ లో బీజేపీ ఈ విధంగా చట్టం తీసుకోని వచ్చింది అని భారతదేశంలోని పేదరిక సమూల నిర్మూలనే విబి జి రామ్ జి లక్ష్యం. దేశానికి స్వాతంత్రం వచ్చి వందేళ్లు పూర్తి చేసుకునే నాటికి అంటే 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిద్భారాత్ 2047 సంకల్పం తీసుకుని అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు.సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రాయాస్, నినాదమే విధానంగా సాహసోపేత సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పదంపై పరుగులెక్కించడంతో పాటు చారిత్రాత్మక పథకాలతో దేశ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. ఈక్రమంలో భాగంగా పాత ఎంజిఎన్ఆర్ఇజివి చట్టాన్ని ఇప్పుడున్న దేశ పరిస్థితులకు అనుగుణంగా పేద ప్రజలకు మరింత దగ్గరగా మార్పు చేస్తూ, మెరుగుపరుస్తూ అభివృద్ధి పరుస్తూ దాని స్థానంలో విబి జి రామ్ జి ఆక్ట్ 2025 (వికసిద్భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ మిషన్) గ్రామీణ ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. పేదరిక నిర్మూలన వలస కూలీల. దళితులు. గిరిజనులు. ఆదివాసీలు. బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన కులాలు పేద రైతులు అగ్రకులాల్లో ఉన్న పేదలు మరియు మైనార్టీ వర్గాల్లో ఉన్న పేదలు . అభివృద్ధి చెందడమే దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వప్నం. పాత చట్టంలో 100 రోజుల పని కొత్త చట్టంలో 125 రోజుల వేతన ఉపాధి హామీ లభిస్తుంది. పాత చట్టంలో మట్టి పనికి ప్రాముఖ్యత ఇచ్చేవారు. కొత్త చట్టంలో మట్టి పనితోపాటు చెరువులు. చెక్ డ్యాములు. పాఠశాలలు. ఆస్పత్రులు. అంగన్వాడీలు. రోడ్లు కాలువలు. షెడ్లు లేదా ఇతర అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అదేవిధంగా పేద కుటుంబాలు మరియు స్వయం సహాయక బృందాల మహిళల ఆదాయం పెంచే కార్యకలాపాలు చేస్తారు. ముఖ్యంగా ఈ చట్టంలో వికలాంగులకు ప్రాధాన్యత కల్పించారు. ప్రతిపక్షాలు పేరు మార్పు విషయంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు.చట్టాన్ని బలోపేతం మరియు మరింత శక్తివంతంగా చేసే ప్రక్రియలో భాగంగా పేరు మార్పు జరిగింది. సంస్కరణలో భాగంగా తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలైన గ్రామ స్వరాజ్యం. గ్రామ వికాసం. గ్రామాల్లో ప్రజలు గౌరవంగా జీవించడం. మరియు గ్రామ అభివృద్ధి. మహాత్మా గాంధీ ఆశయం తీసుకొని ముందుకు వెళుతున్న చట్టమే విబి జి రామ్ జి - 2025 చట్టం. ప్రతిపక్షాలు ఈ చట్టంపై అనవసరమైన రాద్ధాంతం విష ప్రచారం చేస్తున్నాయని వారి ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లెల శ్రీశైలం యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు ఆత్మకూరి స్వామి యాదవ్, మంత్రి సునీల్ పాల్గొన్నారు.

# పార్లమెంటును విజయవంతం చేయండి

**రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు-ప్రవీణ్**

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జనవరి 24)**
సి పి ఎస్ ను రద్దు చేసి ఓ పి సి ని అమలు చేయాలని ఆల్ ఇండియా సెకండరి గ్రేడ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 5 న పార్లమెంట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ రూపొందించిన మండల శాఖ స్టిక్కర్ క్యాలెండర్, జిల్లా క్యాలెండర్ ను రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రవీందర్, హెచ్రీ ఆధ్వర్యంలో శు క్రవారం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, ఎం ఈ ఓ కుమారస్వామి ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని , సీపీఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలన్నారు. వచ్చే నెల 5 న పార్లమెంట్ ముందు తమ నిరసన గలాన్ని




వినిపించేందుకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగుళ్ళపల్లి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ ఉపాధ్యాయులు వెంకన్న, సురేందర్ , అనిల్,కళ్యాణి ,పద్మ, లలిత, రాజు, విజయభాస్కర్ , రాజయ్య, శ్రీ కల వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ కీలక నేతలు చేరిక

**చెన్నారావుపేట జనవరి24(ప్రజాజ్యోతి)**
అమీనాబాద్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కీలక నేతలకి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు చెన్నారావుపేట మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి, గ్రామ పెద్దలు కడుదూరి కోంరయ్య, లంక మారి రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర మల్లారెడ్డి, ఎర్ర అబ్బిరెడ్డి మరియు పలువురు నేతలు చేరారు.ఈ కార్యక్రమంలో:మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ మండల పార్టీ వర్కింగ్



ప్రెసిడెంట్ అమ్మ రాజేష్,అమీనాబాద్ మాజీ సొసైటీ ఛైర్మన్ మురహరి రవి,కడారి సాయిలు, అమీనాబాద్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నార్లాపురం ఐలయ్య, ఉపాధ్యక్షుడు పల్లకొండ తిరుపతి, మండల యూత్ ఉపాధ్యక్షులు మరాటి రాజు సొసైటీ డైరెక్టర్ మల్లాడి వీరారెడ్డి, ఎర్ర రాజన్న యూత్ అధ్యక్షుడు మురహరి రంజిత్, మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

**వరంగల్ సిటీ, జనవరి 24(ప్రజాజ్యోతి):**



వరంగల్ నగరం రంగశాయిపేట కు చెందిన సామాజిక వేత్త, దివ్య చికెన్ సప్లయర్ అధినేత కోన్ రెడ్డి నవీన్ రెడ్డి తండ్రి ధర్మారెడ్డి శనివారం మరణించారు. విషయం తెలుసు కున్న బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు నవీన్ రెడ్డి స్వస్థలం అయిన దేవరుప్పులకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పర పరమేశించారు. ధర్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ప్రదీప్ రావు వెంట బిజెపి నాయకులు కర్నె రవీందర్, నిమ్మల సదానందం, శంకేసి కుమార్, మల్లికార్జున్, స్వామి యాదవ్, రమేష్, రంజిత్, చింతకింది రాజు మరియు సిఐ దేవేందర్, శేఖర్ రెడ్డి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఎల్ఐసీ వృత్తి పవిత్రమైనది

**- దానిని అంకిత భావంతో నిర్వర్తించాలి**

**- లియాఫీ డివిజన్ రెసిడెంట్ సెక్రటరీ పబ్బా రాజాశ్రీనివాసరావు**

**వరంగల్ సిటీ, జనవరి 24(ప్రజాజ్యోతి):**




ఎల్ఐసీ ఏజెంట్ వృత్తి ఎంతో పవిత్రమైనదని దానిని అంకిత భావంతో నిర్వర్తించాలని లియాఫీ 1964 యూనియన్ డివిజన్ రెసిడెంట్ సెక్రటరీ పబ్బా రాజాశ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఎల్ఐసీ ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా వరంగల్ 2 శాఖ కార్యాలయం వద్ద వారి యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బ్రాంచ్ ఇంచార్జి అధ్యక్షులు ఆకుల కుమారస్వామి జెండా ఆవిష్కరణ చేయగా, ప్రధాన కార్యదర్శి తండా అశోక్ కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ రెసిడెంట్ సెక్రటరీ పబ్బా రాజాశ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, దానిని అంకిత భావంతో నిర్వర్తించాలని సూచించారు. 1945 జనవరి 24 వ తేదీన శంశేరాలి నాయకత్వంలో వృత్తి పరిరక్షణ దినోత్సవం ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం బ్రాంచ్ లో ఏజెంట్లకు సర్వీస్ చేసే అసిస్టెంట్ లకు బహుమతి ప్రధానం చేసారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు వర్నె తిరుపతి, బ్రాంచ్ సలహాదారులు మల్లాడి రాజిరెడ్డి, తిప్పని సతీష్, దురిశెట్టి సంతోష్, మన్నెం ఇంద్రారెడ్డి, రాజు, వంగాల వీరస్వామి, వెంకటేశ్వర్లు, రవీందర్, డోలి కోటేశ్వర్, చెల్పూరి శ్రీను, బిక్షపతి, రఘునారెడ్డి, అవునూరి కుమారస్వామి, కృష్ణమూర్తి, హరినాథ్, తిరుపతిరెడ్డి, నల్లం యాకయ్య, మహిళా నాయకురాళ్లు ప్రతిమ, మౌనిక, సునీత సరిత తదితరులు పాల్గొన్నారు.

# మగ్గం,ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ

**టేకుమట్ల జనవరి 24 ప్రజాజ్యోతి న్యూస్**
భూపాలపల్లి నిరుద్యోగ మహిళలకు మగ్గం, ఎంబ్రాయిడరీ లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎస్ బి ఐ గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ బాస రవి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.హాసన్ పర్తి లోని సంస్కృతి విహార్లో భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహిళల కు నెల రోజుల పాటు మగ్గం ఎంబ్రాయిడరి లో ఉచిత శిక్షణనిస్తున్నామని. 18-45 సంవత్సరాల మహిళలు అర్హులన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి సౌకర్యాన్ని కల్పించి కోర్సు మెటీరియల్ ను సైతం ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల వారు రేషన్,ఆధార్, విద్యార్హత జిరాక్స్ పత్రాలను ఫిబ్రవరి - 5 లోపు హాసనపర్తి లోని భారతీయ స్టేట్ బ్యాంక్ సంస్కృతి విహార్ లో అందించాలని మరిన్ని వివరాలకు9704056522, 9849307873, 9949108934 నంబర్లలో సంప్రదించాలని ప్రకటన లో పేర్కొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### ఎస్ఐ ఎన్ సాయిబాబు

**వర్ధన్నపేట, జనవరి 24, ప్రజాజ్యోతి**



జాతీయ సేవా పథకము శీతాకాల శిబిరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వర్ధన్నపేట ఆధ్వర్యంలో దమ్మన్నపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ ఏడు రోజుల శీతాకాల శిబిరంలో సందర్భంగా, ఆరవ రోజు వర్ధన్నపేట పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఎస్సై సాయిబాబా సైబర్ నేరాలు మరియు రోడ్డు భద్రత అనే అంశంపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన కల్పించారు. నేటి యువత హెల్మెట్ ధరించకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా ముఖ్యంగా 18 నుంచి 20 సంవత్సరాల మధ్య యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన చెందుతూ విద్యార్థులకు హితబోధ చేశారు. విద్యార్థులు సోషల్ మీడియాకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ చూపాలని జీవితాన్ని క్రమశిక్షణతో కొనసాగించాలని. ప్రతి విద్యార్థి తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని. అశ్లీల వెబ్సైట్లు చూడరాదని. మత్తు పదార్థాలకు ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపరాదని హితబోధ చేశారు. ముఖ్యంగా యువత క్రికెట్ పై మోజుతో ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడుతూ అప్పు తీసుకుని. తిరిగి చెల్లించలేక యువత ప్రాణాలు కోల్పోతున్నారని. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని. విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల రోడ్డు భద్రత పట్ల అప్రమత్తతో ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ మహేష్ నాయక్ విద్యార్థులను ఉద్దేశిస్తూ ముఖ్యంగా యువత సోషల్ మీడియాకు బాగా అడిక్తయి చదువు పైన శ్రద్ధ చూపలేదని. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో10వ తరగతి విద్యార్థులు మంచి పర్సంటేజ్ తో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు కూడా పాల్గొన్నారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మణిగి రెడ్డప్ప విద్యార్థుల ఉద్దేశిస్తూ. ఈ ఏడు రోజుల శీతాకాల శిబిరంలో విద్యార్థులు క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగించాలని. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ ఉపయోగించరాదని. ట్రిబుల్ రైడింగ్ చేయరాదని. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి తీసుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ యువత హెల్మెట్ ధరించకుండా ఇటీవల కాలంలో ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారని వాటి నివారణ మార్గము హెల్మెట్ ధరించడమేనని విద్యార్థు లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దమ్మన్నపేట గ్రామస్తులు హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు పోలీస్ స్టేషన్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# మేడారం జాతర సందర్భంగా ఇసుక రవాణా నిలిపివేత

**టేకుమట్ల జనవరి 24 ప్రజాజ్యోతి న్యూస్**



భూపాలపల్లి జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మేడారం జాతర ఉన్నందున యాక్సిడెంట్ల నివారణ కొరకు టేకుమట్ల,చిట్యాల, మొగుళ్లపల్లి ప్రాంతాల నుండి ఇసుక లారీలు, ట్రాక్టర్ ల రాకపోకలను ఈ నెల 26 నుండి ఫిబ్రవరి 01 వరకు నిలిపి వేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. జాతర రద్దీలో రోడ్డు ప్రమాదాల నివారణకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎవరైనా నిబంధనలకు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై దాసరి సుధాకర్ హెచ్చరించారు.

# ఎల్‌బి కళాశాలలో జాతీయ ఓటరు నమోదు దినోత్సవంపై అవగాహన




**వరంగల్ సిటీ, జనవరి 24(ప్రజాజ్యోతి):**

నగరంలోని ములుగు రోడ్ లో గల లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటరు నమోదు దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశమని, 77 సంవత్సరాల గణతంత్ర భారత్ లో ఓటర్లు ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ వాయువుల స్వతంత్ర ఫలాల ఆనందాలను ప్రపంచానికి తెలియజేస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమం 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు నమోదు చేసుకోవాలని అన్నారు. జాతీయ ఓటర్ నమోదు కార్యక్రమం సందర్భంగా ఎన్సిసి క్యాడెట్స్ అక్షరాలలో కూర్చొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె రాజేందర్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ఎస్వి రమణారెడ్డి, శివ ప్రసాద్ జూనియర్ అండర్ ఆఫీసర్, శివాని జూనియర్ అండ్ ఆఫీసర్, ఆసియా, సీనియర్ కేడాట్స్ పాల్గొన్నారు.

# నర్సంపేట నుండి మేడారం ప్రత్యేక బస్సులు

### - డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

**నర్సంపేట జనవరి 24 (ప్రజాజ్యోతి)**



నర్సంపేట బస్ స్టేషన్ నుండి ఈనెల 25 నుండి ట జనవరి 31 వరకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుంది. సుమారు ముప్పైరెండు వేల పైగా ప్రయాణికులు నర్సంపేట నుండి మేడారం జాతరకు ప్రయాణిస్తారని అంచనా,ఇందుకుగాను 145 బస్సులను అందుబాటులో ఉంచడం జరిగింది.పరిస్థితి బట్టి మరిన్ని బస్సులను కూడా అందుబాటులోకి వచ్చేలా ఏర్పాటు చేయడం జరిగింది.ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచడం జరుగుతుంది.నర్సంపేట నుండి మేడారంకు పెద్దలకు రూ.270/- పిల్లలకు రూ.170/- గా టికెట్ ధర, కొత్తగూడ నుండి పెద్దలకు 330/-,పిల్లలకు 200/-నిర్ణయించడం జరిగింది. తెలంగాణ ప్రాంతానికి చెందిన మహిళలకు మహాలక్ష్మి ఉచిత ప్రయాణ సౌకర్యం సరియైన ధ్రువీకరణ చూపించి ఎక్స్ ప్రెస్ బస్సుల వరకు ప్రయాణానికి అనుమతించడం జరుగుతుంది.బూత్ కౌంటర్లు ఏర్పాటు చేసి మేడారం జాతరకు తరలి వెళ్లే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ప్రత్యేకంగా క్యూలైన్లను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం,ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేసి వాటి ద్వారా భక్తులను బస్సులలో ఎక్కించడం జరుగుతుంది. టికెట్ కౌంటర్లు 24 గంటలు పనిచేస్తాయి. జాతరకు సుమారు400 మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వహించనున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం తగిన ఏర్పాటు చేయడం తో పాటు త్రాగునీరు, పబ్లిక్ టాయిలెట్స్, తగు సూచనలను, సలహాలను అందించడానికి హెల్ప్ డెస్క్, మెడికల్ సదుపాయం ప్రయాణికులకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం అని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలియజేసారు.భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయడం ద్వారా అమ్మవార్ల గద్దెల అతి సమీపం వ రకు చేరుకుంటారు కావున ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకుని అమ్మవార్ల ఆశీర్వాదం పొందగలరని ఆమె కోరారు.

# మద్యానికి బానిసైన భర్త.. మనస్తాపంతో భార్య బలి

### పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య



**నెక్కొండ, జనవరి 24:(ప్రజా జ్యోతి)**

భర్త మద్యపాన వ్యసనం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. కుటుంబ బాధ్యతలు పట్టించుకోకుండా నిత్యం తాగొచ్చి గొడవ పడుతుండటంతో మనస్తాపం చెందిన భార్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని వెంకట్ నాయక్ తండాలో జరిగింది. తండాకు చెందిన బానోత్ సాలమ్మ (45) వ్యవసాయం చేస్తూ ఇద్దరు కుమారులను సాకుతోంది. భర్త రాజు ఎటువంటి పని చేయకుండా నిత్యం మద్యం తాగి వేధిస్తుండటంతో ఆమె మానసికంగా కుంగిపోయింది. ఈ నెల 20న మద్యం మత్తులో రాజు గొడవ పడటంతో, తీవ్ర మనస్తాపానికి గురైన సాలమ్మ అదే రోజు రాత్రి పురుగుల మందు తాగింది. చికిత్స నిమిత్తం హనుమకొండలోని చక్రవర్తి ఆసుపత్రిలో చేర్పించగా, అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలి పెద్ద కుమారుడు సుధాకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు పోలీసులు బాధితుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించి, అక్కడే ఎఫ్.ఐ.ఆర్ కాపీని సుధాకర్ కు అందజేశారు.

# గోపాలమిత్ర సేవలలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**పాలకుర్తి జనవరి24/ ప్రజా జ్యోతి**



మండలంలోని దర్దేపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరానికి గ్రామ సర్పంచ్ గణపురం రేణుక సురేష్ ఉపసర్పచ్ బాలబోయిన సోమయ్య, తాడేం రవి ప్రారంభించిన అనంతరం చెన్నూర్ పశు వైద్యాధికారి డా జి.రమ్య, మల్యాపూర్ డా ఎం.అనేష్ 66 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితముగా నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్వైజర్ వై.రాజేశ్వర్ రావు, జెవిఓ. శివప్రసాద్ గోపాలమిత్ర లు,చిక్కుడు సమ్మయ్య, బి.మధు మోహన్,ఆర్ సమ్మయ్య,సందీప్, ఉప్పలయ్య గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# జాతరలో ప్లాస్టిక్ నిషేధం

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జనవరి 24)**



మినీ మేడారం జాతరలో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధిస్తున్నట్లు జాతర కమిటీ ప్రధాన కార్యదర్శి చదువు అన్న రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగారావు నీల రాజు భద్రయ్యలు తెలిపారు. శనివారం జాతర జరిగే ఆవరణలో కమిటీ సభ్యులతో ఎస్సై అశోక్ సమావేశమయ్యారు. జాతర జరిగే సమయంలో భక్తులకు ఎలాంటి ప్రమాద సంఘటనలు చోటు చేసుకోకుండా సౌకర్యాలు ఏర్పాట్లపై సమీక్షించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులతో చర్చించారు. వాహనాలను నిలిపివేసే ప్రదేశాలను గుర్తించి అందుకు తగిన ఏర్పాట్లు చర్యలు చేపట్టారు. ఇతర సౌకర్యాలపై కమిటీ సభ్యులతో చర్చించి సౌకర్యాలు ఏర్పాట్లను సమీక్షించారు.


# కోటగుళ్లలో కాకతీయుల కుడ్యచిత్రాలను సంరక్షించాలి

**మూడు రోజులపాటు టార్చ్ ఆధ్వర్యంలో చిత్రాల పరిశీలన**

**కుడ్యచిత్రాలను భావితరాలకు అందించాలని టార్చ్ కార్యదర్శి అరవింద్ ఆర్య విజ్ఞప్తి**

**టార్చ్ ఆధ్వర్యంలో పురావస్తు శాఖ ఉన్నతాధికారులకు లేఖలు**





**గణపురం ప్రజాజ్యోతి జనవరి 24**

కాకతీయుల చారిత్రక సంపద కోటగుళ్ల ఆలయంలో ఉన్న సుమారు 800 ఏళ్ల నాటిఅరుదైన కుడ్యచిత్రాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టీం ఆఫ్ రీసెర్చ్ ఆన్ కల్చర్ హెరిటేజ్ (టార్చ్) కార్యదర్శి చరిత్రకారుడు అరవింద్ ఆర్య అన్నారు. గత మూడు రోజులుగా కోటగుళ్ళ ఆలయ సముదాయాల్లో కుడ్య చిత్రాలను టార్చ్ ఆధ్వర్యంలో నలుగురు బృందం పరిశీలించి ఫోటోలు వీడియోలు చిత్రీకరించారు. ఈ సందర్భంగా అరవింద్ ఆర్య మాట్లాడుతూ శిల్ప సంపద నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆలయ రాతి దూలాలు, పైకప్పు పలకలపై సహజ రంగులతో చిత్రించిన నర్తకులు, కిన్నెరలు, హంసలు వంటి దృశ్యాలు నేటికీ కాకతీయుల కళా నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని కాలక్రమంలో వాతావరణ ప్రభావాలు, సరైన సంరక్షణ లేకపోవడం వల్ల ఈ చిత్రాలు మసకబారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కుడ్య చిత్రాలకు సంబంధించిన అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కోటగుళ్లలోని కాకతీయ కాలపు కుడ్య చిత్రాలను శాస్త్రీయ పద్ధతుల్లో పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురావస్తు శాఖను కోరారు.కాకతీయుల పాలనా కాలం తెలంగాణ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమని వారి వారసత్వానికి ఈ కుడ్యచిత్రాలు కీలక ఆధారాలని అరవింద్ ఆర్య తెలిపారు. శిల్పకళతో పాటు చిత్రలేఖనంలో కూడా కాకతీయులు ఎంత నిష్ణాతులో ఈ చిత్రాలు స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన అన్నారు. సరైన పరిరక్షణ లేక ఇప్పటికే 90 శాతం చిత్రాలు పాడయ్యాయని , వీటిని తక్షణం కాపాడాల్సిన అవసరం ఉందని ఈ విషయమై పురావస్తు శాఖ డైరెక్టర్?కు లేఖ ద్వారా వినతి చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కోటగుళ్లలోని ఈ అమూల్యమైన కుడ్య చిత్రాలను కాపాడితే, భవిష్యత్ తరాలకు కాకతీయుల కళా వైభవాన్ని అందించినట్లవుతుందని అరవింద్ ఆర్య అన్నారు. ఈ పరిశోధనలో తాళ్ల పెల్లి నందకిషోర్, అరుణ్ కుమార్ నలిమెల , నవీన్,లు పాల్గొన్నారు.

# ఆడ పిల్ల ఉన్న ప్రతీ ఇల్లు ఎప్పుడు సంతోషకరంగా ఉంటుంది

**ప్రతీ కుటుంబానికి ఆడపిల్ల ఒక గిఫ్ట్ లాంటిది బాలికల హక్కులను పరిరక్షించాలి**

**ఉజ్వలతో బాలికల అభ్యున్నతికి కృషి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 24 (ప్రజాజ్యోతి) :**

ఆడపిల్ల ఉన్న ప్రతీ ఇల్లు ఎప్పుడు సంతోషకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై క్రమం తప్పకుండ వివిధ శాఖల అధికారులను సమన్వయము చేస్తు ఉజ్వల అనే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఆడపిల్ల లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ఉజ్వల ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉజ్వల కమిటీలను ఏర్పాటు చేసి బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టంపై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. అలాగే "బేటీ బచావో -- డిజిటల్ హటావో" అనే సందేశంతో బాలికలను డిజిటల్ దుర్వినియోగం నుండి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతి బాలికకు విద్య అందించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజంలో మహిళల కు, ఆడపిల్ల లకి గొప్ప హోదా ఉండాలన్నారు. మన జిల్లా లో అమ్మాయిలకె చదువు మీద ఎక్కువ ఆసక్తి ఉందని, ఇలాగే తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ఒక్క చదువులోనే కాక క్రీడల్లో, ఎన్సిసి సాంస్కృతిక కార్యక్రమాలలో ఆడపిల్లలు భాగస్వామ్యం అయ్యేల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దోహద పడాలన్నారు. వారికి సరైన నైపుణ్యలను అందిస్తే ఆకాశమే హద్దుగా వారి భవిష్యత్ సాగుతుందన్నారు. సమాజంలో మహిళలు, ఆడపిల్లల మీద



ఉండే సాంఘిక వివక్ష ను అరికట్టి వారి ప్రాధాన్యత గురించి అవగాహన పెంచడానికి అందరూ కృషి చేయాలన్నారు. డీసీపీ రాజమేంద్ర నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, పిల్లలు ఎదుర్కొనే సమస్యలను ఇంటి నుంచే ఆన్?లైన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసే సౌకర్యాన్ని తెలంగాణ పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ బాలిక దినోత్సవం -- 2026 సందర్భంగా ఈ కార్యక్రమంలో భాగంగా "మిస్ జనగామ -- 2026" పేరుతో బాలికలకు మూడు దశలలో పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమం సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన లు ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఉజ్వల పథకం ప్రారంభం కావడం శుభప్రదమని, ఇది బాలికల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిఓ కోదండరాములు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జడ్పీ అదనపు సీఈఓ, జీసీడీఓ గౌసియా బేగం , సీడబ్ల్యూసీ చైర్మన్ ఉప్పలయ్య , సభ్యులు శ్రీలత, కవిత , డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది, బాలికలు, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ సేవలను గ్రామ ప్రజలు అందరు వినియోగించుకోవాలి

**పాలకుర్తి జనవరి 24/ ప్రజాజ్యోతి**




మండలంలోని గూడూరు గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండే భారతీయ తపాల శాఖ వినియోగం సేవలలో భాగంగా శనివారం సర్పంచ్ మాచర్ల స్వరూప అధ్యక్షతన నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో జనగామ ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రవి పాల్గొని మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా అందించబడే వివిధ రకాల పొదుపు,బీమా పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. మహిళలకు, చిన్నపిల్లలకు, పౌరులకు అందరికీ తపాలా శాఖ ద్వారా అందించే పొదుపు పథకాలు, బీమా పథకాలు ఐపిపిబి బ్యాంకింగ్ ద్వారా అందించ బడే అన్ని సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ స్రవంతి, మాచర్ల శ్రీనివాసులు,చీమలపాటి భాస్కర్,బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, గ్రామ ప్రజలు ఖాతాదారులు పాల్గొన్నారు.

# ప్రి మెట్రిక్ స్కాలర్షిప్ నమోదు లక్ష్యం

**అధికారులు సమన్వయంతో చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 24 (ప్రజాజ్యోతి) :**



ప్రి మెట్రిక్ స్కాలర్షిప్ నమోదు లక్ష్యాన్ని సాధించే అంశం మీద ఎంపీడీఓలు, ఎంఆర్ఓలు, ఎంఈఓలతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఉదయం క్యాంపు కార్యాలయం నుండి జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగాం జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,నోడల్ అధికారులు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్పు సజావుగా నమోదు కోసం సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇ-పాస్ వెబ్సైట్లో దరఖాస్తుల నమోదులో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి అని ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డి.ఎస్.డి.ఓ విక్రమ్ పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే నా లక్ష్యం

**గ్రామ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తా**

**కాట్రపల్లి గ్రామ సర్పంచ్ రాపాక పద్మ ప్రశాంత్**

**రాయపర్తి జనవరి 24 ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో మహిళా సంఘాల కోసం మహిళా సమాఖ్య భవనం నిర్మించడానికి శనివారం గ్రామపంచాయతీలో తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. ఇట్టి తీర్మానాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు ఆమోదం తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అంగడి ప్రాంగణంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద సమస్య తలెత్తడంతో వాటర్ ట్యాంకు సంబంధించిన బోర్లు ఆగిపోవడంతో వెంటనే అక్కడికి వెళ్లి విద్యుత్తు అంతరాయం కలగకుండా సమస్యలు పరిశీలించి వెంటనే పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంల గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఉప సర్పంచ్ గుండ్లపల్లి మధు,గ్రామ వార్డ్ మెంబర్స్: చిట్యాల వెంకన్న, కోలుకొండ ప్రశాంత్, మహమ్మద్ యాస్మిన్ హుస్సేన్, ముప్పిడి మమత సంజీవ మహమ్మద్ అఫీజా అన్వర్, వేల్పుగొండ ఉమా భిక్షపతి, కందుకూరి నరేందర్, మహమ్మద్ నాసర్, గుమ్మడి రాజు ఎలేంద్ర వెంకన్న మహిళ సంఘం సి ఏ లు గుండ్లపల్లి అశోక్, అనీస్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా షటిల్ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం

**గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

**మండల కేంద్రంలో మూడు రోజుల షటిల్ క్రీడోత్సవాలు ప్రారంభం**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 24**

ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గణపురం బాల్ బ్యాడ్మింటన్ షటిల్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి షటిల్ క్రీడలను సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం లాంచనంగా క్రీడలను ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి షటిల్ క్రీడలను మండల కేంద్రంలో నిర్వహించడం ఆనందంగా ఉందని మూడు రోజులపాటు నిర్వహించే క్రీడల్లో 60 జట్లు పాల్గొంటాయని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విడిదీనేని అశోక్, గణపురం ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, సాధన్ రెడ్డి, షటిల్ టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# బెంగళూరులో శిక్షణ పూర్తి చేసుకున్న నెక్కొండ ఆదర్శ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు

**చెన్నారావుపేట జనవరి 24 (ప్రజా జ్యోతి)**



ప్రాంతీయ ఆంగ్ల భాషా సంస్థ (ఆర్ఐఈ) దక్షిణ భారతదేశం, బెంగళూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 30 రోజుల సర్టిఫికేట్ కోర్స్ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న నెక్కొండ మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు గుగులోతు శేఖర్ విజయవంతంగా పూర్తి చేశారు. ఆగస్టు 01, 2025 నుండి ఆగస్టు 30, 2025 వరకు జరిగిన ఈ శిక్షణలో ఆయన ఆంగ్ల భాషా నైపుణ్యాలు, బోధనా పద్ధతులు (అప్రోచెస్ అండ్ మెథడ్స్) లాంగ్వేజ్ టీచింగ్ ప్రాక్టీస్ మరియు మూల్యాంకనం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ పొందారు. ఈ కోర్సులో ఆయన ప్రతిభ కనబరిచి ూ గ్రేడ్ సర్టిఫికేట్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎమ్. ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ.. ఇటువంటి శిక్షణల ద్వారా ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం మెరుగుపడటమే కాకుండా, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహద పడతాయని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన శేఖర్ ని ప్రిన్సిపాల్ మరియు తోటి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# జాతరలో ప్లాస్టిక్ నిషేధం

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జనవరి 24)**

మినీ మేడారం జాతరలో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధిస్తున్నట్లు జాతర కమిటీ ప్రధాన కార్యదర్శి చదువు అన్న రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగారావు నీల రాజు భద్రయ్యలు తెలిపారు. శనివారం జాతర జరిగే ఆవరణలో కమిటీ సభ్యులతో ఎస్సై అశోక్ సమావేశమయ్యారు. జాతర జరిగే సమయంలో భక్తులకు ఎలాంటి ప్రమాద సంఘటనలు చోటు చేసుకోకుండా సౌకర్యాలు ఏర్పాట్లపై సమీక్షించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులతో చర్చించారు. వాహనాలను నిలిపివేసి ప్రదేశాలను గుర్తించి అందుకు తగిన ఏర్పాట్లు చర్యలు చేపట్టారు. ఇతర సౌకర్యాలపై కమిటీ సభ్యులతో చర్చించి సౌకర్యాలు ఏర్పాట్లును సమీక్షించారు.

# జంపన్నవాగు లెవలింగ్ పనులపై అనుమానాలు

**జాతరకు ముందే వాగులో ప్రమాద ఘంటికలు**

**కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమా - భక్తుల భద్రతపై తలెత్తుతున్న ప్రశ్నలు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క- సారలమ్మ మహా జాతర--2026ను ఈ నెల 28 నుంచి 31 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.100 కోట్ల నిధులతో విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. కోట్లాది భక్తులకు మౌళిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్న వేళ, జంపన్న వాగులో జరిగిన ఓ ఘటన జాతర ఏర్పాట్లపై అనుమానాలకు తావిస్తోంది. భక్తుల సౌకర్యం కోసం చేపట్టిన పనుల్లో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, పైపై పనులే ప్రమాదాలకు దారి తీస్తున్నాయా ?అన్న ప్రశ్నలు మరోసారి తెరపైకి వచ్చాయి. జాతర ప్రారంభానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో ఈ ఘటన కలకలం రేపుతోంది. మేడారం జాతరలో భాగంగా భక్తులు జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం ఆనవాయితీ. ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసిన ప్రభుత్వం, జంపన్న వాగు పరిసరాల్లో భారీ ఏర్పాట్లు చేసింది. ప్రమాదాలు జరగకుండా వాగులో ఎత్తు లోతులను సరిచేసి ఇసుకను చదును చేయాలని అధికార యంత్రాంగం పనులు చేపట్టింది .అయితే జాతర ఇంకా ప్రారంభం కాకముందే, పూర్తిస్థాయి నీటి విడుదల జరగకముందే శుక్రవారం జంపన్నవాగు వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. పుణ్య స్నానాలు ఆచరిస్తున్న సమయంలో ముగ్గురు భక్తులు అకస్మాత్తుగా లోతైన నీటిలో మునిగిపోతుండగా, అక్కడే అప్రమత్తంగా ఉన్న 5వ బెటాలియన్ ఎస్ఆర్ఎఫ్ బృందం,ములుగు జిల్లా పోలీస్ సిబ్బంది సాహసోపేతంగా వారిని రక్షించారు. ఈ ఘటనలో భూపాలపల్లి ప్రాంతానికి చెందిన 36 ఏళ్ల వ్యక్తితో పాటు 14,13 ఏళ్ల ఇద్దరు బాలికలు మునిగి పోతుండగా, కొద్ది క్షణాల తేడాతో వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. ఈ ఘటనతో జంపన్న వాగులో చేపట్టిన లెవలింగ్ పనుల నాణ్యతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కోట్ల రూపాయలు వెచ్చించి చేసిన పనుల్లో లోతైన ప్రాంతాలు ఎలా మిగిలాయి? చదును చేశామని చెప్పినా పైపై పనులు చేసి వదిలేశారా? పూర్తి స్థాయి నీటి విడుదల కాకముందే ఇంత లోతు ఉంటే, జాతర రోజుల్లో పరిస్థితి ఏంటి? అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మునిగి పోయిన వారు చిన్నపిల్లలు కాకపోయినా ప్రమాదానికి గురికావడం లోతు తీవ్రతను స్పష్టం చేస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. కొందరు భక్తులు,స్థానికులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆరోపిస్తున్నారు. పేపర్లపై పనులు పూర్తయ్యాయని చూపించి, వాస్తవంగా వాగు అడుగున ప్రమాదకరమైన లోతులు అలాగే వదిలేశారని వాపోతున్నారు. భక్తుల ప్రాణ భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తుంటే,కొంతమంది కాంట్రాక్టర్లు చేతివాటం చూపితే ఆ నిధుల ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. జాతర ప్రారంభమయ్యేలోపు జంపన్న వాగులో లెవలింగ్ పనులపై సమగ్ర తనిఖీచేపట్టి లోతైన ప్రాంతాలను గుర్తించి అవసరమైతే పనులు చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. జాతర ప్రారంభానికి ఇంకా కొద్ది రోజులే మిగిలి ఉన్న వేళ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా స్పందిస్తుందా..? లేక మరో ప్రమాదం తర్వాతే చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాల్సిందే.

# ఎన్నికల నిర్వహణలో శిక్షణ, సామర్థ్యాభివృద్ధి అంశంలో చేసిన ఉత్తమ కృషికి జిల్లా కలెక్టర్‌కు అవార్డు

**నేడు గవర్నర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డును అందుకోనున్న కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 24 (ప్రజాజ్యోతి)**



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వేడుకల్లో జనగామ జిల్లా మరో విశిష్ట గౌరవాన్ని సాధించింది. ఎన్నికల నిర్వహణలో శిక్షణ, సామర్థ్యాభివృద్ధి అంశంలో చేసిన ఉత్తమ కృషికి గాను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అవార్డుకు ఎంపిక అయ్యారు. నేడు జనవరి 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ స్వీకరించనున్నారు. కలెక్టర్ దిశా నిర్దేశంతో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు ముందస్తుగా, నిరంతరంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఎన్నికల నిర్వహణను అధికారులు సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్క అధికారికి కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. సమిష్టి కృషి వల్లనే జిల్లాకి ఈ అవార్డు దక్కిందని తెలిపారు. ఈ అవార్డు ద్వారా జనగామ జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యం కలిగి ఉందని పలువురు అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# రాజా ఏకాంబరంకు జనరల్ నాలెడ్జ్ లో బాలమిత్ర 2025 బిరుదు ప్రధానం

**రఘునాథపల్లి, జనవరి 24 ( ప్రజాజ్యోతి )**



రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన పసునూరి సురేష్ రమ్య దంపతుల కుమారుడు రాజా ఏకాంబరం కరీంనగర్ లోని కళాభారతిలో జరిగిన జాతీయ స్థాయి కల్చరల్ ఫెస్టివల్ లో పాల్గొని జనరల్ నాలెడ్జ్ పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచ డంతో మొదటి బహుమతి సాధించడంతో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలునికి రాష్ట్రస్థాయి బాలమిత్ర 2025 బిరుదు ప్రధాన కార్యక్రమం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ వర్ధంతి సందర్భంగా శ్రీ వలుస సుభాష్ చంద్రబోస్ చేతుల మీదుగా బాలమిత్ర బిరుదు ప్రధానం చేసి ప్రశంసా పత్రాన్ని అందించడం జరిగింది. అంతకుముందు బాలుడు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2025 అచీవర్ అవార్డు సాధించినందుకు బాలున్ని ఘనంగా సన్మానించడం జరిగింది. దింతో స్థానికులు పలువురు బాలున్ని అభినందించారు.

# వరంగల్ జిల్లా కలెక్టర్‌కు విశిష్ట గౌరవం

## ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు



**వరంగల్ కలెక్టరేట్ జనవరి 24 (ప్రజా జ్యోతి):** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వేడుకల్లో వరంగల్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది. ఎన్నికల నిర్వహణ లో వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన ఉత్తమ కృషికి గాను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. నేడు (జనవరి 25) హైదరాబాద్?లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించనున్నారు.కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు ముందస్తుగా మరియు నిరంతరంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగు పరచడం, పార దర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి.అలాగే, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజా స్వామ్యంపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ,"జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైంది" అని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ అవార్డు వరంగల్ జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతి బింబిస్తోందని అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం

**వరంగల్ కలెక్టరేట్ జనవరి 24 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన శనివారం జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యలక్ష్మీ, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ ,డిసిపి అంకిత్ కుమార్, అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి, కమిటీ సభ్యులు పాల్గొని జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 31 వరకు నమోదైన మొత్తం 180 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు గాను 75 మందికి రూ.74 లక్షల 48 వేల రూపాయలు మంజూరు చేయగా, ఇప్పటి వరకు రూ.74 లక్షల 35 వేల 500 రూపాయలను ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ఖర్చుల కింద చెల్లించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఎస్సీ ఎస్టీ బాధితులకు చెల్లించవలసిన పెండింగ్ రిక్వైర్మెంట్ కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి సహకారం అందించాలని పేర్కొన్నారు.సివిల్ రైట్స్ డే సందర్భంగా మండలాల వారిగా తహసీల్దారులు, ఎస్ హెచ్ ఓ లు తప్పనిసరిగా పాల్గొని, అట్రాసిటీ కేసులపై ప్రజల్లో అవగాహన కల్పించేలా కళాజాత బృందాల ద్వారా ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆసుపత్రుల్లో చికిత్సలు, పరీక్షల ఫీజులను డిస్ప్లే బోర్డులలో స్పష్టంగా ప్రదర్శించి, అక్కడ పేర్కొన్న ఫీజులనే వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ హుస్సేన్ నాయక్ జిల్లా కలెక్టర్?కు




సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో ఒకే విధమైన కన్సల్టెన్సీ ఫీజులు, టెస్టుల ఫీజులు అమలు చేసేలా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని కోరగా, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విద్య, వైద్యం సామాన్య ప్రజలకు అందు బాటులో ఉండేలా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తీసుకుంటున్న చర్యలను కమిటీ సభ్యులు అభినందించారు. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదైనప్పటికీ పోలీసు యంత్రాంగం కేసులు సక్రమంగా నమోదు చేయడం లేదని కమిటీ సభ్యులు తెలుపగా డీసీపీ అంకిత కుమార్ స్పందిస్తూ, ఈ అంశంపై పర్యవేక్షణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా గుడుంబా, గాంజా దొరుకుతున్న ప్రాంతాలను గుర్తించి కఠిన చర్యలు చేపట్టేలా ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, వరంగల్ నర్సంపేట వర్ధన్నపేట మామునూరు ఏసీపీలు మరియు కమిటీ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్, భూక్య హుసేన్ నాయక్ , నామిండ్ల చిన్నస్వామి, మహంకాళి యాదగిరి, సోమయ్య, సాంబయ్య, రవి మరియు సంబంధిత సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేడారంలో బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్ ను ప్రారంభించిన మంత్రి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో చిన్న పిల్లతో జాతరకు వచ్చే మహిళల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన(బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్) శిశు వులకు పాలిచ్చే గదిని శనివారం రాత్రి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు?.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ శిశుసంక్షేమశాఖ




అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు (26న) బతుకమ్మ కుంటలో వీక్ ఎండ్ ప్రోగ్రాం

### ప్రముఖ గాయకుడు రాం మిర్యాల చే ఆట, పాట

### ముందుకు వచ్చినందుకు సంస్థ ప్రతినిధులను అభినందించిన కలెక్టర్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 24 (ప్రజాజ్యోతి)**

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి జరిగిన బతుకమ్మ కుంటలో ప్రముఖ గాయకుడి తో రేపు (26 న) సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నిర్వీ శికార, ఏరో విల్లాస్ సంస్థ ప్రతినిధులు కలెక్టర్ ని గతంలో కలిసిన సందర్భంలో జనగాం పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుక వచ్చేందుకు బతుకమ్మ కుంటను అభివృద్ధి చేయడం జరుగుతుందని అక్కడ ప్రజలు, చిన్నారులు ఉత్సాహంగా గడిపేలా ఏవైనా కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ కోరగా ఇందుకు సానుకూలంగా స్పందించిన సంస్థ యాజమానులు బతుకమ్మ కుంట ప్రారంభం అయిన నేపథ్యంలో రేపు ప్రముఖ గాయకుడు రాం మిరియాలచే కన్సర్ట్ ఏర్పాటు చేయాలనీ సంకల్పించినట్టు దీనికి అవసరమగు అనుమతులు ఇప్పించాలని, ముఖ్య అతిధిగారావాలని శనివారం కలెక్టర్ ని క్యాంపు ఆఫీస్ లో కలిసి సంస్థ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎంటర్టైన్మెంట్ అందించేందుకు ముందుకు వచ్చినందుకు వారిని అభినందిస్తు తప్పకుండ ప్రోగ్రాం కి వస్తామని ప్రజలు కూడా ఈ ప్రోగ్రాం లో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. బతుకమ్మ కుంటలో ప్రజలకు ఆహ్లాద వాతావరణం కల్పించెందుకు పలు సంస్థలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. రేపు (26 న) సాయంత్రం 6 గంటలకు బతుకమ్మ కుంటలో ప్రముఖ గాయకుడు రాం మిరియాల చే జరిగే ప్రోగ్రాం కి పట్టణ ప్రజలు ఉచితంగా రావచ్చని, ఎలాంటి ఎంట్రీ ఫీ లేదని పట్టణ ప్రజలు సాయంత్రం 5.30 గంటల వరకు చేరుకోవాలని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# నూతన పాలకవర్గానికి ఘన సన్మానం



**నల్లబెల్లి, జనవరి 24 ( ప్రజా జ్యోతి):** నల్లబెల్లి ?మండలంలోని దస్తగిరిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీస్) ఉపాధ్యాయులు వేణుకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.?ఈ సందర్భంగా నూతన సర్పంచ్ పులి రమేష్, ఉప సర్పంచ్ బాషబోయిన సంధ్యలతో పాటు వార్డు సభ్యులను మరియు పంచాయతీ కార్యదర్శి గుల్లపెల్లి శ్రవణ్ను ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామాభివృద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని, పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ లు పంపిణీ చేయడం జరిగింది.?ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ కిషోర్, అంగన్వాడీ టీచర్ సుమలత, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కుంచించుకుపోయిన ప్రధాన దారి 65 ఫీట్ల రోడ్డు కబ్జా



**నల్లబెల్లి, జనవరి 24 ( ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ఆక్రమణల కోరల్లో చిక్కుకుంది. మూడు దశాబ్దాల క్రితం గ్రామాభివృద్ధి ధ్యేయంగా నిర్దేశించిన 65 ఫీట్ల వెడల్పు రోడ్డు, నేడు అక్రమార్కుల పుణ్యమా అని 50 ఫీట్లకే పరిమితమైంది. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.?1990వ సంవత్సరంలో నల్లబెల్లి ప్రధాన రహదారిని 65 ఫీట్ల వెడల్పుతో విస్తరించాలని గ్రామ పంచాయతీ అప్పట్లో చారిత్రాత్మక తీర్మానం చేసింది. దీని ప్రకారం. రోడ్డుకు ఒకవైపు 32.5 ఫీట్ల మేర స్థలాన్ని సేకరించి తొలి సైడ్ డ్రైనేజీని కూడా నిర్మించారు. అయితే, కాలక్రమేణా పర్యవేక్షణ కరువవడంతో సుమారు 15 ఫీట్ల వెడల్పు గల ప్రధాన రహదారి భూమి కబ్జాదారుల పరమైందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.?మద్దెల వాగు నుంచి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బ్రిడ్జి వరకు ఎస్సారెస్పీ డీబీఎం,38 కాలువ కట్ట కూడా కబ్జాకు గురైంది. అనేక చోట్ల కాలువ స్థలాన్ని ఆక్రమించి పక్కా భవనాలు నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. రాజకీయ పలుకుబడి ఉన్న కొందరు నేతలే ఈ ఆక్రమణల వెనుక ఉన్నారని, అందుకే అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.?గతంలో ఇదే విశాలమైన రహదారిపై పెద్ద ఎత్తున వారపు సంత (అంగడి) నిర్వహించేవారు. ప్రస్తుతం స్థలం కుంచించుకుపోవడంతో వ్యాపారులు రోడ్డుపైనే క్రయవిక్రయాలు సాగించాల్సి వస్తోంది. ఫలితంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. అంబులెన్స్?లు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొందని ప్రయాణికులు వాపోతున్నారు.?ప్రభుత్వ ప్రధాన రహదారిపై జరిగిన ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని నల్లబెల్లి గ్రామస్తులు కోరుతున్నారు. సర్వే నిర్వహించి అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా 65 ఫీట్ల రహదారిని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో రహదారి మరింత కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భక్తుల జాతరా కాంట్రాక్టర్ల దోపిడీ జాతరా

**మద్ది మేడారంలో పైపై పనులకే పరిమితంశాశ్వత అభివృద్ధికి ఏనాటికీ మోక్షం**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు, భక్తులు**






**నల్లబెల్లి, జనవరి 24 ( ప్రజా జ్యోతి):** దక్షిణ కాశీగా పేరుగా ంచిన మేడారం తర్వాత అంతటి ఘనత వహించిన నల్లబెల్లి మండలం మద్ది మేడారం జాతరలో భక్తుల సౌకర్యాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. జాతర పేరుతో ఏటా లక్షలాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నా, క్షేత్రస్థాయిలో భక్తులకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. తాత్కాలిక హంగులకే నిధులు తగలేస్తూ శాశ్వత అభివృద్ధిని గాలికొదిలేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ?జాతర సమీపిస్తున్న తరుణంలో హడావిడిగా చేపట్టే పనులు నాణ్యతకు తిలోదకాలిస్తున్నాయి. వేసిన రోడ్లు వారం తిరగకముందే వెక్కిరిస్తున్నాయి. అసంపూర్తి మరుగుదొడ్లు, తాగునీటి సరఫరాలో లోపాలు భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఏటా తాత్కాలిక పనులకే ప్రాధాన్యతనిస్తూ కాంట్రాక్టర్లు తమ జేబులు నింపుకుంటున్నారని, అధికారులు సైతం వారికే వత్తాసు పలుకుతున్నారని గ్రామస్థులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.గత 50 సంవత్సరాలుగా అధికారుల తీరులో మార్పు రావడం లేదని స్థానిక నేత మామిండ్ల మోహన్ రెడ్డి విమర్శించారు. ఎంతోమంది ప్రజాప్రతినిధులు మారుతున్నా, జాతర అభివృద్ధి మాత్రం అడుగు ముందుకు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు చేపట్టడం వల్ల ప్రజాధనం వృధా అవుతోందని గాదే కుమారస్వామి మండిపడ్డారు. భద్రతా ప్రమాణాలు పాటించ కపోవడం వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ?మేడారం తర్వాత మేడారంగా భక్తులు కొలిచే మద్ది మేడారం జాతరకు ప్రభుత్వం తక్షణమే శాశ్వత అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. నిధుల దుర్వినియోగంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి, అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## టైక్వాండో గేమ్స్ జాతీయ స్థాయికి సెలెక్ట్ అయిన జనగామ ఏకశిల విద్యార్థి అఖిల



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 24 (ప్రజాజ్యోతి)** కాకతీయ యూనివర్సిటీ వరంగల్ లో శనివారం నిర్వహించిన ఆల్ ఇండియా యూనివర్సిటీ టైక్వాండో గేమ్స్ సెలక్షన్స్ లో జనగాం ఏకశిలా డిగ్రీ కాలేజ్ కు చెందిన టైక్వాండో విద్యార్థి సిహెచ్ అఖిల, అండర్ 46 కేజీల విభాగంలో కోర్గిలో సెలెక్ట్ అయింది. త్వరలో జరగబోయే ఆల్ ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో పాల్గొననుంది. ఈ సందర్భంగా జనగాం జిల్లా ఏకశిలా డిగ్రీ కాలేజ్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ మల్లికార్జున్ మాట్లాడుతూ తమ కాలేజ్ విద్యార్థి సిహెచ్. అఖిల ఇప్పటికీ చాలా మెడల్స్ సాధించి కాలేజీకి జనగామ కి మంచి పేరు తీసుకువస్తుందని, ఇప్పుడు ఆలిండియా యూనివర్సిటీలో మెడల్ సాధించాలని కోరుకుంటున్నాము. కాలేజీ యాజమాన్యం తరఫున నుండి ఆల్ ది బెస్ట్ తెలిపారు. అఖిల మాట్లాడుతూ స్పోర్ట్స్ లో తనకు సపోర్ట్ చేసిన ప్రిన్సిపాల్ మల్లికార్జున, యాజమాన్యం నాగరాజు, మా కోచ్ ఎం.డి. అబ్బాస్ మాస్టర్, తనకు సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఐనవోలు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పోలపల్లి శివశంకర్ రెడ్డి ప్రకటించిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట/ ఐనవోలు జనవరి 24, ప్రజా జ్యోతి** హన్మకొండ జిల్లా, ఐనవోలు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నరసింహులగూడెం గ్రామ సర్పంచ్ శ్రీ పోలపల్లి శివశంకర్ రెడ్డిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల బలోపేతం, సర్పంచుల సమస్యలను సమిష్టిగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సర్పంచుల ఫోరం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పోలపల్లి శివశంకర్ రెడ్డి నాయకత్వంలో ఐనవోలు మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు..గ్రామీణ పాలనలో సర్పంచుల పాత్ర అత్యంత ముఖ్యమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**వర్ధన్నపేట, జనవరి 24, ప్రజా జ్యోతి** ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి జారీ పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలయ్యాయి.ఈ సంఘటన మండలంలోని ల్యాబర్తి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ల్యాబర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు నాల్లం సుధాకర్ గౌడ్ రోజు మాదిరిగానే వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కారు. ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తీవ్రగాయాలయ్యాయి. అతడిని గుర్తించిన స్థానికులు చికిత్స నిమిత్తం108 సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పరామర్శించిన కల్లు గీతా కార్మిక సంఘం నాయకులు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలైన గీత కార్మికుడు నాల్లం సుధాకర్ గౌడ్ ను కల్లు గీతా కార్మిక సంఘం నాయకులు పరామర్శించారు.ల్యాబర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాడిచెట్టు పైనుంచి కిందపడి ఎంజిఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళపెల్లి నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మేరుగు విరస్వామి గౌడ్, గౌరవ సలహాదారులు సట్ల సూరయ్య గౌడ్, మండల అధ్యక్షులు జనగాం యాకయ్య గౌడ్, ల్యాబర్తి సొసైటీ అధ్యక్షులు బత్తిని రాజబాబు గౌడ్ ఎంజిఎం ఆసుపత్రికి వెళ్లి సుధాకర్ గౌడ్ ను పరామర్శించి, బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు

## జనగామకు నవోదయ కేంద్రీయ విద్యాలయాలు కావాలని ప్రధానమంత్రి కి ఎక్స్ లో పోస్ట్ చేసిన బిర్రు ఇస్తారి



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 24 ( ప్రజాజ్యోతి) :** జనగాం జిల్లాకు నవోదయ విద్యాలయం, కేంద్రీయ విద్యాలయం కావాలని, జనగామ జిల్లా నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి ప్రధానమంత్రి నరేందర్ మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎక్స్ లో పోస్ట్ చేశారు. జనగామ వెనుకబడిన ప్రాంతమని, విద్యా అవకాశాలు మెరుగైన అవకాశాలు ఉన్నాయని, నవోదయ విద్యాలయం, కేంద్రీయ విద్యాలయంలో చదువాలనుకుంటే వరంగల్ హైదరాబాద్ వెళ్ళవలసి వస్తుందని, జనగామ ప్రాంతం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్నా జనగామ ప్రాంతంలో నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని, కేంద్రానికి సంబంధించిన విద్యాసంస్థలు జనగామ జిల్లాకు వస్తే పేద మధ్య తరగతి పిల్లలు ఎంతగానో అభివృద్ధి చెందుతారని, ఉపాధి అవకాశాలు కూడా దొరుకుతాయని కోరినట్లు తెలిపారు.